www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 15 జూన్ 2024
5
తిరుపతి



నాయుడుపేటలో..

కుంటి సాకులతో..

బిఆర్ అంబేద్కర్ స్టడీసర్కిళ్లు మూత

సత్యవేడు, ఎస్పీడబ్ల్యూ కేంద్రాలు తొలగింపు

సర్క్యులర్ జారీ చేసిన అధికారులు

అడ్మిషన్లు తక్కువ ఉన్నాయంటూ మెలిక

ప్రజాశక్తి- తిరుపతి

చదువుకోవాలనే కోరిక వుండి... ఏవేని కారణాలవల్ల కళాశాలకు వెళ్లలేనివారికి ఉన్నత విద్యావకాశాలను అందించటమే ధ్యేయంగా ఏర్పడ్డ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్లను కుంటి సాకులతో వదిలించుకునేందుకు అధికారులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఓవైపు పిల్లలందరికీ నిర్బంధ విద్య, అందరికీ ఉన్నత విద్య అందించడమే తమ ప్రభుత్వాల లక్ష్యం అంటూ గొప్పలు చెప్పుకుంటున్నారు. మరోవైపు ఇలా అడ్మిషన్లు తక్కువ ఉన్నాయని కుంటి సాకులు చెబుతూ పేద మధ్యతరగతి వర్గాల వారికి ఉన్నత విద్యను అందని ద్రాక్షగా మారుస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 9 కేంద్రాల్లో విస్తతంగా సేవలందించిన స్టడీ సెంటర్లను క్రమేపి కుదిస్తూ వస్తున్నారు. తాజాగా సత్యవేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు అయిన సెంటర్ తో పాటు, తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ ఆవరణలోని విద్యా కేంద్రాలలో రద్దు చేసేందుకు యాజమాన్యం సర్క్యులర్ జారీ చేసింది. గత నాలుగేళ్ళ క్రితం ఇదే తరహాలో పీలేరు కేంద్రాన్ని తొలగించింది. ఇప్పుడు మళ్లీ రెండు కేంద్రాలను తొలగించేందుకు రంగం సిద్ధం చేయడం పట్ల తీవ్ర విమర్శలు వెల్లువెత్తు తుండటం గమనార్హం.

దూర విద్యావిధానాన్ని భారతదేశంలో మొదట ప్రవేశపెట్టిందే డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయము. పూర్వం ఆంధ్ర ప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయముగా పిలవబడుతున్న ఈ వర్సిటీ 1982 నుంచి ఆంధ్ర రాష్ట్రంలో సేవలందిస్తోంది. దీనికి 218 విద్యాకేంద్రాలు , 23 ప్రాంతీయ సమన్వయ కేంద్రాలు, పిజి కేంద్రాలు ఉన్నాయి. గత నాలుగు దశాబ్దాల క్రితం తిరుపతిలో రీజనల్ సెంటర్ గా ప్రారంభమైనప్పటికీ, అనతి కాలంలోనే చిత్తూరు, పుత్తూరు, కుప్పం, మదనపల్లి, పలమనేరు, పీలేరు, సత్యవేడు, శ్రీకాళహస్తి ప్రాంతాలలో స్టడీ సెంటర్లను ప్రారంభించింది. ఇప్పటివరకు దాదాపు 30 వేల మందికి పైగా ఉన్నత విద్యను అందించింది. ఈ స్టడీ సెంటర్లలో చదువుకున్న పేద, మధ్యతరగతి వర్గాల అభ్యర్థులు నేడు అనేకానేక ఉన్నత స్థానాల్లోనూ ఉన్నట్లు వర్సిటీ సిబ్బంది పేర్కొంటున్నారు. అయితే అంతటి ప్రాశస్త్యం ఉన్న స్టడీ సెంటర్ల నిర్వహణ తమకు భారమైందనే కుంటి సాకులు చెబుతూ తొలగిస్తుండడం గమనార్హం.

సర్క్యులర్ ఇచ్చిన మాట వాస్తవమే
కళ్యాణి, తిరుపతి ప్రాంతీయ సమన్వయ కేంద్రం అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ

తిరుపతి పద్మావతి యూనివర్సిటీలోని స్టడీ సెంటర్ తో పాటు, సత్యవేడు విద్యా కేంద్రాన్ని తొలగించాలని వర్సిటీ యాజమాన్యం భావిస్తోంది. అందుకు అనుగుణంగానే సర్క్యులర్లను జారీ చేసిన మాట వాస్తవమే. అయితే ఇంకా ఆ సెంటర్లను రద్దు పరచలేదు. నిర్వహణ భారం, అక్కడ అడ్మిషన్లు రోజురోజుకీ తగ్గిపోతుండటం తోనే వర్సిటీ యాజమాన్యం ఈ నిర్ణయం తీసుకొని ఉండొచ్చు.

పర్స సత్యనారాయణకు 'రెడ్'సెల్యూట్

85మంది రక్త(ప్రాణ)దానం..!

మాట్లాడుతున్న కందారపు మురళి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

పర్స సత్యనారాయణ శతజయంతి పురస్కరించుకుని సిఐటియు ఆధ్వర్యంలో తిరుపతి జిల్లావ్యాప్తంగా రక్తదాన శిబిరాలు నిర్వహించారు. తిరుపతిలో 38మంది, సత్యవేడు, శ్రీకాళహస్తిలో 12మంది, గూడూరులో 10 మంది, సూళ్లూరుపేట, నాయుడుపేటలో 25 మంది కలిపి మొత్తం 85 మంది రక్తదానం చేశారు. తిరుపతి సిఐటియు కార్యాలయంలో స్విమ్స్ బ్లడ్‌బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి తెలిపారు.

తిరుపతి స్విమ్స్ బ్లడ్‌బ్యాంక్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం విజయవంతం అయ్యింది. సిఐటియు కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని స్విమ్స్ సిఎంఒ డాక్టర్ మునస్వామి, బ్లడ్‌బ్యాంక్ విభాగాధిపతి డాక్టర్ శ్రీధర్‌బాబు ప్రారంభించారు. డాక్టర్ శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జూన్ 14న రక్తదాన దినోత్సవాన్ని జరుపుకుంటారని, అన్ని దానాలకన్నా రక్తదానం మిన్న అని అన్నారు. 18-60 ఏళ్ల లోపు ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చుని, రక్తం అందక దేశంలో ప్రతిరోజూ దాదాపు పదివేల మంది చనిపోతున్నారని తెలిపారు. డాక్టర్ మునస్వామి మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్న వారు రక్తదానానికి అర్హులని, హెపటైటిస్ బి, సి, హెచ్ఐవి, డయాబెటిస్ ఇన్సులిన్ తీసుకుంటున్నవారు మినహా అందరూ రక్దఆనం చేయవచ్చన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ తాము అడిగిన వెంటనే శిబిరాన్ని నిర్వహించుటకు అంగీకరించిన స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డాక్టర్ ఆర్వి కుమార్‌గారికి కృతజ్ఞతలు తెలిపారు. 36 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్‌బాబు, డాక్టర్ జీవన్, సిస్టర్ ఇందిరమ్మ, సిఐటియు జిల్లా అధ్యక్షులు జిబిఎస్ మణ్యం,టి.సుబ్రమణ్యం, జయచంద్ర, సాయిలక్ష్మి, నగర నాయకులు వేణు, మాధవ క్రిష్ణ, బుజ్జి, తంజావూరు మురళి పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో... శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆస్పత్రిలో మెలుగు రమేష్, నాగలాపురం నాగరాజు రక్తదానం చేశారు. కార్మికులు శ్రమ చేసే సందర్భంలో ప్రమాదాలు జ రిగిన సందర్భంగా రక్తం లేక ఎన్నో ప్రాణాలుపోతున్నాయని, ఎమర్జన్సీ సమయంలో తమ వారికి రక్తం దొరక్క ప్రజలు తీవ్రమైన మనోవేదనకు గురవుతున్నారన్నారు. రక్తదానం చేసిన వారు స్పెషల్ లీవ్ తీసుకోవచ్చనే నిబంధన ఉందన్నారు. అమ్మ ఫౌండేషన్ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు.

గూడూరు టౌన్‌లో.. ఏరియా ఆస్పత్రిలో సిఐటియు ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు బివి రమణయ్య అధ్యక్షతన జరిగింది. రక్తం అనేది మార్కెట్లో దొరికే వస్తువు కాదని, ఎవరో ఒకరు రక్తదానం చేస్తే మరొకరికి ప్రాణదానం చేయగలమన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ జూనియర్ కాలేజి వైస్ ప్రిన్సిపల్ జోగి హరీష్‌కుమార్, నాయకులు కె.శశికుమార్, వై.కిషోర్, జె.కల్యాణ్, వైఎస్ సురేష్, పి.శ్రీనివాసులు, బి.రమేష్, అడపాల ప్రసాద్ పాల్గొన్నారు.

నాయుడుపేటలో.. ప్రభుత్వాసుపత్రిలో సిఐటియు అధ్యక్షులు మమేష్‌బాబు, కార్యదర్శి శివకవి ముకుంద ఆధ్వర్యంలో జరిగింది. రక్తదానంపై అవగాహన కల్పించినపుడే ప్రజలకు అనుకున్నంత మోతాదులో రక్తం దొరుకుతుందన్నారు. నాయకులు ప్రతాప్, కుమార్, మోహన్, ఉదయ్ పాల్గొన్నారు.



శ్రీకాళహస్తిలో..

రేపు 'ఇజ్రాయిల్ మారణహోమం'పై సదస్సు

ప్రజాశక్తి - రేణిగుంట

పాలస్తీనాపై ఇజ్రాయిల్ జరుపుతున్న మారణహోమాన్ని ఆపాలంటూ సంఘీభావ సదస్సు రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో ఈనెల 16న ఆదివారం నిర్వహించనున్నట్లు కన్వీనర్ ఒ.వెంకటరమణ తెలిపారు. ఎన్నికల సమరంలో పడి పాలస్తీనాలో మారణహోమం జరుగుతున్నా మనం సరిగ్గా స్పందించలేకపోయామన్నారు. ఇజ్రాయిల్ బాంబుల ఫిరంగులు, డ్రోన్ల దాడుల్లో మరణించిన వృద్ధులు, మహిళలు, పసికందుల గురించి ఒకసారి స్మరించుకోవాల్సి ఉందన్నారు. 40వేల మంది సామాన్యులు చంపబడ్డారన్నారు. ప్రపంచశాంతిని కోరుకునే అందరికీ ఆహ్వానమని అన్నారు. ఇజ్రాయిల్ అహంకారంతో అమెరికా అండదండలతో పాలస్తీనాలోని గాజా, రఫా ప్రజలపై జరుపుతున్న దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. రేణిగుంట ఫ్లైఓవర్ వంతెన కూరగాయల మార్కెట్ వద్ద ఆదివారం ఉదయం 10 గంటలకు జరిగే ఈ సదస్సుకు ప్రధాన వక్తలుగా సీనియర్ జర్నలిస్టు రాఘవశర్మ, జెవివి నాయకులు షరీఫ్, ఆవాజ్ నాయకులు ఢిల్లీబాష తదితరులు హాజరవుతారని తెలిపారు.

ఇండస్ట్రియల్ కారిడార్ త్వరితగతిన పూర్తి చేయాలి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

వైజాగ్ -చెన్నయ్ ఇండస్ట్రియల్ కారిడార్ అభివద్ధి పనులకు సంబంధించి పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ నందు వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ అభివద్ధి పనులలో భాగమైన ఏడు ఇండస్ట్రియల్ ఎస్టేట్ లకు నీటి సరఫరా పనులు, భూసేకరణ, ఆక్రమణ ల విషయాలు తదితర పలు అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, పీడీ ఎన్హెచ్ఎఐ వెంకటేష్, గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్, జిల్లా ఆర్ అండ్ బి అధికారి మధుసూదన్ రావు, ఏపీఐఐసి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నరసింహులు, తిరుపతి స్పెషల్ ప్రాజెక్ట్స్ జోన్ జడ్ ఎం, నెల్లూరు విజయరత్నం, డిప్యూటీ జడ్ఎం చంద్రశేఖరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమర్జెన్సీ మాక్‌డ్రిల్ విజయవంతం

ప్రజాశక్తి - తిరుపతి సిటి

అత్యవసర పరిస్థితులు ఎదురైనపుడు వేగంగా ప్రతిస్పందించే తీరును మెరుగుపరిచే ప్రయత్నంలో ఇండియన్ సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ విభాగంలో ప్రముఖ సంస్థ ఎజి అండ్ పి ప్రథమ్ సంస్థ ఆధ్వర్యంలో లెవెల్ 3 మాక్‌డ్రిల్ విజయవంతంగా నిర్వహించారు. తిరుపతి జిల్లా రేణిగుంట మండలం గాజులమండ్యంలోని కోకో స్టేషన్‌లో ఈ డ్రిల్ నిర్వహించారు. గాజులమండ్యం ఎస్ఐ సునీల్ మాట్లాడుతూ గ్యాస్ లీకేజీ, అగ్ని ప్రమాదాల గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలన్నారు. సంస్థ ప్రతినిధులు శ్రీను, గౌతమ్ ఆనంద్, శబరిబాబు పాల్గొన్నారు.

రేపు యుపిఎస్‌సి ప్రిలిమ్స్ పరీక్ష

తిరుపతి జిల్లాలో 11 పరీక్షా కేంద్రాలు

హాజరు కానున్న 5518 మంది అభ్యర్థులు

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

ఈ నెల 16న ఆదివారం యుపిఎస్‌సి సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ పరీక్షలు 2024 పకడ్బందీగా నిర్వహించాలని, పరీక్షలకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ విసి హాల్ నందు ఈ నెల 16 న జరగనున్న యు.పి.ఎస్.సి. సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో ఈ పరీక్షలకు 11 కేంద్రాలను ఏర్పాటు చేశామని, 5518 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. ఇందుకొరకు 11 మంది లోకల్ ఇన్స్పెక్టింగ్ అధికారి(తహశీల్దార్), 11 చీఫ్ సూపరింటెండెట్స్, ఐదుగురు జిల్లా అధికారులను సహాయ సమన్వయ అధికారులుగా విధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ పరీక్షలకు జిల్లా జాయింట్ కలెక్టర్ అబ్జర్వర్ గా వ్యవహరిస్తారని , తిరుపతి ఆర్.డి.ఓ. పరీక్ష పేపర్ల కస్టోడియన్ గా వ్యవహరించనున్నారని. తిరుపతి ఆర్.డి.ఓ. కార్యాలయంలో ఈ నెల 15, 16 తేదీలలో కంట్రోల్ రూమ్ నెం 9000665565, 9676928804 లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఆదివారం ఉదయం 9.30-11.30మధ్య, మధ్యాహ్నం 2.30 నుంచి 4.30 మధ్య పరీక్ష జరుగుతుందని తెలిపారు. 30 నిమిషాల ముందు పరీక్షా కేంద్రాల ప్రధాన గేట్లను మూసివేస్తారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్ పాల్గొన్నారు.

సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత

'అంకురా'లో రేపు మెగా బేబీ షవర్

ప్రజాశక్తి-తిరుపతి సిటి

పోటీ ప్రపంచంలో మారుతున్న కాలానికి అనుగుణంగా పెరుగుతున్న సాంకేతిక నైపుణ్యాన్ని అందిపుచ్చుకుని సాధారణ ప్రసవాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలనే సదుద్దేశంతో అంకురా హాస్పిటల్ ఫర్ ఉమెన్స్ అండ్ చిల్డ్రన్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈ నెల 16న ఆదివారం మెగా బేబీ షవర్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ డాక్టరు వంశీకృష్ణ తెలిపారు. స్థానిక రేణిగుంటరోడ్డులోని హీరోహోండా షోరూం పక్కనున్న అంకురా ఆసుపత్రి వద్ద ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ ప్రస్తుతం సాధారణ ప్రసవాలు తగ్గుముఖం పడుతున్నాయని, సిజేరియన్స్‌కు దూరం చేసేందుకు అంకురా ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు ఈ నెల 16వ తేది మెగా బేబీ షవర్ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించనున్నామని వెల్లడించారు. తిరుపతి కొరమేనుగుంటలోని ఎం కన్వెన్షన్ హాల్‌లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నామని తెలిపారు. గర్భవతులకు ప్రసవాలపై అవగాహన పెరిగి సాధారణ ప్రసవాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలన్నదే తమ ఉద్దేశమన్నారు. గర్భం దాల్చామన్న ఆనందాన్ని తల్లిదండ్రులకు చివరి వరకు ఉండేలా చూడలన్న దృడ సంకల్పంతో ఉన్నామన్నారు. గర్భం దాల్చినప్పటి నుంచి మహిళలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. ఎటువంటి ఆహార నియమాలు పాటించాలి. బిడ్డ ఎదుగుదలతో పాటు ఆరోగ్యకరమైన ప్రసవం అయ్యేందుకు పలు సూచనలు ఇవ్వనున్నట్లు తెలిపారు. వీటితో పాటు మహిళలకు క్రీడలు, హస్య, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశామన్నారు. అందులో బాగంగా గర్భవతులకు స్టాండ్ ఆప్ కామిడీ, రాంప్ వాక్, ఫోటో బాత్, ఫన్ యాక్టివిటీస్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ చేసుకుని పాల్గొనేవారికి ఒక లక్కీ డిప్పును కూడా ఏర్పాటు చేశామని, ఇందులో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా తమ ఆసుపత్రిలో షూట్‌రూమ్‌తో ఫ్రీ డెలివరీ, ద్వితీయ బహుమతిగా ఫ్రీరూమ్ అప్‌గ్రేడడ్ టు షూట్ రూమ్, తృతీయ బహుమతిగా ఫ్రీ రూమ్ అప్‌గ్రేడడ్ అందించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని గర్భవతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాలకు 8977535060 ఫోన్ నెంబరును సంప్రదించాలని కోరారు.

'విశ్వసనీయతకు మారుపేరు చంద్రబాబు'



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

విశ్వసనీయతకు మారుపేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిలిచిపోతారనీ, ఇచ్చిన మాట ప్రకారం మొదటి సంతకం-మెగా డీఎస్సీపైన చేయడం అందుకు నిదర్శనమని టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఉమేష్ రావు అన్నారు. చంద్రబాబు ఎన్నికలలో హామీ ఇచ్చిన విధంగానే ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు తీసుకున్న వెంటనే సుమారు 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడానికి మెగా డీఎస్సీని, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, పెన్షన్ రూ.4 వేలకు పెంపు, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, నైపుణ్యగణనపై సంతకాలు చేయడం హర్షణీయమని శుక్రవారం కొనియాడారు. బుజ్జి, కోటా చంద్రశేఖర్, భాస్కర్, మణి, శివ, గణేష్, మైనారిటీ నాయకులు షేక్ జిలానీ, యస్.కె.సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ రక్తదాన దినోత్సవం

ప్రజాశక్తి-తిరుపతి సిటి

ప్రపంచ రక్తదాన దినోత్సవ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టరు యు.శ్రీహరి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. స్థానిక మానస సరోవర్ హోటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి తిరుపతి శాసనసభ్యులు అరణి శ్రీనివాసులు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఎంహెచ్‌వో మాట్లాడుతూ రక్తదానం చెయ్యడానికి 15 -20 నిమిషాలు పడుతుందని, ఇది నొప్పి రహిత ప్రక్రియ అని తెలిపారు. ఒకరు రక్తదానం చేస్తే ఒకేసారి ముగ్గురు వ్యక్తుల ప్రాణాలను కాపాడుతుందని, ఒక వయోజన వ్యక్తి 4-6 లీటర్ల రక్తాన్ని సురక్షితంగా దానం చేయగలడని, దానం చేసిన రక్తం 90 రోజులో పూర్తిగా మనిషికి తిరిగి శరీరంలో చేరుతుందని, ఒకరు రక్త దానం చేయడం వలన రక్తం, ప్లాస్మా, ప్లేట్‌లెట్స్‌గా మార్చి ముగ్గురు వ్యక్తులకు ప్రాణాలను నిలబడతాయని చెప్పారు. ఎంఎల్‌ఏ ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ రక్తదానం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వి వైద్యాకళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖరన్, రుయా సూపరింటెండెంట్ డాక్టరు రవిప్రభు, ప్రసూతి వైద్యాశాల సూపరింటెండెంట్ డాక్టరు పార్ధసారధి రెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్‌వో శ్రీనివాసులు రెడ్డి, డిపిఎంవో శ్రీనివాసులు పాల్గొన్నారు. ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా జెసిఐ తిరుపతి విభాగం వారు తయారు చేసిన ఆన్‌లైన్ రక్తదాన జాబితా వెబ్‌సైట్‌ను ఎంఎల్‌ఎ ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అద్యక్షులు టివై. చైతన్య తేజ్, పూర్వ అధ్యక్షులు గుణశేఖర్, కార్యదర్శి ఆర్.శేషసాయి పాల్గొన్నారు.

బి.ఉమారాజేశ్వరికి డాక్టరేట్ ప్రదానం

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ ఫార్మసీ విభాగం పరిశోధక విద్యార్థిని బి.ఉమారాజేశ్వరికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు వర్సిటీ డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య జీవనజ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. ఫార్మసీ విభాగానికి చెందిన ఆచార్యులు ఎస్ జ్యోత్స్నరాణి పర్యవేక్షణలో " డిజైన్ అండ్ ఎవల్యూషన్ ఆఫ్ నావెల్ తెరాప్యూటిక్ ఏజెంట్స్ ఫ్రమ్ నేచురల్ ఆరిజిన్ టు టార్గెట్ జాంతిన్ ఆక్సిడోరిడక్టేస్" అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించినట్లు వెల్లడించారు.

ఘనంగా ఆదిత్య బిర్లా జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

పద్మభూషణ్ డాక్టర్ కుమార మంగళం బిర్లాజి 57వ జన్మదినం శుభ సందర్భంగా స్థానిక గాంధీ రోడ్ లోని కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి సి రాయులు ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా జరిగింది. మొదటగా కేక్ కట్ చేసి అనంతరం 500 మంది పేద ప్రజలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పిసి రాయులు మాట్లాడుతూ పద్మభూషణ్ డాక్టర్ కుమార మంగళం బిర్లాజి వారి కుటుంబం ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. వారి దగ్గర 37 దేశాలలో సుమారు 1లక్ష 80 వేల మంది ఉద్యోగులు వివిధ బిర్లా సంస్థలలో పనిచేస్తునారన్నారు. ఈ కార్యక్రమంలో బండి మధుసూదన రెడ్డి, ఉదయగిరి కష్ణమూర్తి, డాక్టర్ పి రెడ్డప్ప , గాదే సుబ్రహ్మణ్య రెడ్డి పాల్గొన్నారు.

ఎంఎల్‌ఏను మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్‌జీవో నాయకులు

ప్రజాశక్తి-తిరుపతి సిటి

ఏపీ ఎన్జీవో అసోసియేషన్ తిరుపతి నగర శాఖ అధ్యక్షులు ఎస్ సురేష్ బాబు ఆధ్వర్యంలో, ఎన్‌జీవో నాయకులు తిరుపతి ఎంఎల్‌ఏ ఆరణి శ్రీనివాసులుని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ ఏ సమస్య ఉన్న తన దష్టికి తీసుకొస్తే పరిష్కరించే దానికి ముందు ఉంటానని, ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని, త్వరలో మళ్లీ ఉద్యోగులందరితో కలిసి సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పైన దష్టి సారిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర శాఖ కార్యదర్శి బాలాజీ, కోశాధికారి శ్రీనివాసులు, రఘు, చెన్నకేశవులు పాల్గొన్నారు.

గోవిందరాజస్వామి ఆలయంలో పుష్పయాగం

ప్రజాశక్తి-తిరుపతి సిటి

గోవిందరాజస్వామి ఆలయంలో శుక్రవారం పుష్పయాగం ఘనంగా నిర్వహించారు. ఉదయం 9.30 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజస్వామి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో అభిషేకం చేశారు. ఆలయంలో మధ్యాహ్నం 1 నుండి సాయంత్రం 4 గంటల వరకు అర్చకుల వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ పుష్పయాగం వైభవంగా జరిగింది. సాయంత్రం 6.30 గంటలకు స్వామి, అమ్మవార్లు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శాంతి, ఉద్యానవన విభాగం డెప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, గార్డెన్ మేనేజర్ జనార్దన్ రెడ్డి, ఏఇవో ముని కష్ణారెడ్డి, సూపరింటెండెంట్ మోహన్ రావు, టెంపుల్ ఇన్స్పెక్టర్ ధనంజయ, భక్తులు పాల్గొన్నారు.

భూహక్కు చట్టం రద్దుతో ఆస్తులకు రక్షణ : ఆరణి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఎపి భూహక్కు చట్టాన్ని రద్దు చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకోవడాన్ని హర్షిస్తూ న్యాయవాదులు ఎన్టీఆర్ విగ్రహం వద్ద సంబరాలు చేసుకున్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఎంఎల్ఎ ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ ఏపీ భూహక్కు చట్టాన్ని రద్దు చేయడం వల్ల ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించినట్లయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోపీచంద్, మాజీ ఎంఎల్ఎ సుగుణమ్మ, డాక్టర్ హరిప్రసాద్, వూకా విజయ్‌కుమార్, చినబాబు, బుల్లెట్ రమణ పాల్గొన్నారు.

మురుగు కాలువలో పడిన పశువును రక్షిస్తున్న యువకులు

డ్రైయిన్‌లో పడ్డ ఆవు
రక్షించిన యువత

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: నిత్యం మానవ త్వం మంటగలిసే సంఘటనలు తప్ప మానవ త్వం పరిమళించే ఘటనలు సమాజంలో మనం అరుదుగా చూస్తుంటాము. అలాంటి సంఘటనే శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ఎదుట చోటు చేసుకుంది. శ్రీకాళహస్తి-పిచ్చాటూరు రోడ్డులో వెళుతున్న ఓ ఆవు ప్రమాద వశాత్తు పురుషుల డిగ్రీ కాలేజీ ఎదుట ఉన్న మురుగు నీటి కాలువలో పడింది. అందులోంచి లేవలేక ఆపసోపాలు పడింది. అదే సమయంలో అటుగా వెళుతున్న యువకులు తమకెందుకులే అని ఊరుకోకుండా కర్రల సాయంతో ఆవును ఒడ్డుకు చేర్చి రక్షించారు. ఆవును రక్షించడంలో యువకులు చూపిన మానవత్వానికి స్థానికులు అభినందించారు.

కూటమి విజయం ప్రజలది: కిరణ్ రాయల్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఆంధ్రప్రదేశ్‌లో కూటమి పార్టీల విజయం రాష్ట్ర ప్రజలదని జనసేన తిరుపతి అసెంబ్లీ బాధ్యులు కిరణ్ రాయల్ వ్యాఖ్యానించారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనసేన అధ్యక్షుడిగా పవన్ కళ్యాణ్ అలుపెరుగని పోరాటం చేసి నేడు కూటమి పార్టీలుగా ఏర్పడి అత్యధిక సీట్లను సాధించి ఉప ముఖ్యమంత్రి స్థానాన్ని సాధించారని సంతోషం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో పవన్ కళ్యాణ్ మరో ఉన్నత పదవిని తప్పక అధిరోహిస్తారని ఆశిస్తున్నామన్నారు. తిరుమలలో విచ్చలవిడిగా అక్రమంగా తట్టలు పెట్టి వ్యాపారాలు చేసుకుంటున్నారని, తిరుమల నుంచే ప్రక్షాళన మొదలు పెడతానని సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించడం హర్షనీయ మన్నారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు సుభాషిని, మునస్వామి, హేమంత్, కిషోర్, సుమన్ పాల్గొన్నారు.

ఇసుక తాగేలిలో 104 సేవలు

ప్రజాశక్తి -తిరుపతి డెస్క్: ఏర్పేడు మండలం ఇసుక తాగేలి గ్రామంలో 104 వైద్య సేవలు డాక్టర్ ఓ సురేష్ బాబు ఆధ్వర్యంలో శుక్రవారం అందించారు. గర్భిణులకు, వృద్ధులకు, తదితరులకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పి సౌభాగ్య, ఏఎన్ఎం వల్లెమ్మ, ఆశ వర్కర్స్ సుబ్బమ్మ, చంద్రమ్మ, నిర్మలమ్మ, 104 స్టాఫ్ బత్తయ్య, యోగానంద్ వైద్య సేవలు అందించారు.

మంత్రిని కలిసిన ఆనంద గౌడ్

ప్రజాశక్తి - క్యాంపస్ : రాష్ట్రంలో నూతన మంత్రి మండలిలో బీసీ సంక్షేమం, సంక్షేమ శాఖ మంత్రిగా నియమితులైన ఎస్ సవితని, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బ్రహ్మంచౌదరిని అమరావతిలో ఆనంద గౌడ్ కలిసి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలుగా బడుగు బలహీన వర్గాలను తీవ్ర అణచివేతకు గురయ్యారని సంక్షేమ పథకాలు గాని, బీసీల నిధులు గత ప్రభుత్వంలో భారీగా దుర్వినియోగం అయ్యాయని దీనిపై విచారణ జరిపించాలని కోరారు. బీసీ రక్షణ చట్టం ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కే. రామ్మోహన్, వేణుగోపాల్, శివ గౌడ్ పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబుకు పాలాభిషేకం

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయంలో నిరుద్యోగులు, విద్యార్థులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తొలి సంతకం చేయడం పట్ల ఆనందంతో ఆయన చిత్రపటానికి శుక్రవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా టీఎన్ఎస్ఎఫ్ రామకృష్ణ నాయుడు మాట్లాడుతూ నవ్యాంధ్రను ఉద్యోగాఆంధ్రప్రదేశ్ గా మార్చారని యువతకి ఉపాధి అవకాశాలు, ఉద్యోగులకు భరోసా భద్రతను కల్పిస్తూ ప్రజలకు అండగా నిలిచే నిర్ణయాలతో యావత్ ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి పథంలో నడిపించే విధంగా ముందుకు సాగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న, శంకర్ నాయక్, నాగేంద్ర శ్రీరామ్, బషీర్, రామంజి, లక్ష్మన్న, బీసన్న, గణేష్, సోమేశ్, పెద్దయ్య, వీరేష్, రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు అవగాహన

ప్రజాశక్తి -తిరుపతి డెస్క్: ఏర్పేడు మండలం బండారుపల్లి గ్రామ పంచాయతీలో ఉపాధి కూలీలతో వారు పని చేసే చోట ఆర్థిక అక్షరాస్యత కేంద్రం వారు ఆర్థిక అవగాహన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ను పుత్తూరు తహశీల్దారు కె శ్రీనివాస గౌడ్, డిప్యూటీ తహశీల్దారు ఎం సురేష్, అధికారులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ మాట్లాడుతూ పట్టణంలోనూ రూరల్ మండలంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని. ఏదైనా ఫిర్యాదులు వచ్చిన వెంటనే వారికి పరిష్కారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో ఎ ఎస్ ఒ మునికృష్ణయ్య, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జి గురుస్వామి, వి ఆర్ ఒ లు పాల్గొన్నారు.

మంత్రి వర్గంలో చోటు హర్షణీయం: జనసేన

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: రాష్ట్ర మంత్రివర్గంలో జనసేన ఎమ్మెల్యేలకు చోటు దక్కడం హర్షణీయమని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పవన్ కల్యాణ్, ఆహార, పౌర సరఫరాల శాఖా మంత్రిగా నాదెండ్ల మనోహర్, పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రిగా దుర్గేష్ దుర్గేష్ లకు అవకాశం రావడం గొప్ప పరిణామమన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిరక్షణ, ఆర్థికాభివృద్ధి అంశాల్లో జనసేన మంత్రులు ముందుంటారని కితాబిచ్చారు.

ఫరూక్ షిబ్లీని కలిసిన ముస్లిం మతపెద్దలు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఫరూక్ షిబ్లీని విజయవాడలో ఆయన స్వగృహంలో నగిరి నియోజవర్గం పుత్తూరు ముస్లిం మత పెద్దలు కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మతగురు గౌస్ బాషా, మత గురు అలీషా చిత్తూర్ పార్లమెంట్ టిడిపి ఆర్గనైజ్ సెక్రెటరీ ఎస్.కే, షబ్బర్ ,సలీం, నగిరి నియోజవర్గం టిడిపి ఆర్గనైజ్ సెక్రెటరీ ఎస్ . హమీద్ భాషా, పాల్గొన్నారు.

బట్టి జన్మదిన వేడుకలకు సన్నాహాలు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : తెలంగాణా డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క జన్మదినం శనివారం సందర్భంగా గూడూరు పట్టణానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త కొండా కాశీ ఆధ్వర్యంలో హైదారాబాద్ లోని ప్రజా భవన్ లో 108 మంది బ్రాహ్మణ దంపతులచే ఆశీర్వచనం కార్యక్రమాన్ని నిర్వహించేందుకు తానే స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆలయ అధికారులు

ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -రామచంద్రాపురం: తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధ ఆలయమైన అప్పలాయగుంట ప్రసన్న వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిద్దామని తిరుమల తిరుపతి దేవస్థానం జేఈవో వీర బ్రహ్మం పిలుపు నిచ్చారు. ఈ నెల 17 వ తేదీ నుండి 25 వ తేదీ వరకు ఘనంగా జరగనున్నాయి. శుక్రవారం అప్పలాయగుంటలో జేఈఓ వీరబ్రహ్మం, ప్రధాన అర్చకులు అధికారులు బ్రహ్మోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 17వ తేదీ ఉదయం ధ్వజారోహణంతో ప్రారంభమై సాయంత్రం పెద్ద శేష వాహనం, 18వ తేదీ ఉదయం చిన్న శేష వాహనం సాయంత్రం హంస వాహనం, 19 ఉదయం సింహ వాహనం, సాయంత్రం ముత్యపు పందిరి వాహనం, 20 ఉదయం కల్ప వృక్ష వాహనం, సాయంత్రం కళ్యాణోత్సవం, సర్వభూపాల వాహనం, 21 ఉదయం మోహిని అవతారం, సాయంత్రం గరుడ వాహనం, 22 ఉదయం హనుమంత వాహనం సాయంత్రం గజవాహనం, 23వ తేదీ ఉదయం సూర్యప్రభ వాహనం సాయంత్రం చంద్రప్రభ వాహనం, 24 ఉదయం రథోత్సవం, సాయంత్రం అశ్వ వాహనం, 25 ఉదయం చక్రస్నానం, సాయంత్రం ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయన్నారు.

సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాలి: ఎంపిపి

ప్రజాశక్తి -రామచంద్రాపురం: సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీపీ బ్రహ్మానంద రెడ్డి వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారులు పంచాయతీల్లో పర్యవేక్షణ చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. తాగునీటి సమస్య తలెత్తకుండా సత్వర చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. అంగన్‌వాడీ విద్యార్థులకు, గర్భిణులకు పౌష్టికాహారం అందేలా చూడాలని ఐసిడిఎస్ సూపర్వైజర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రత్యూష, అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి బ్రహ్మానందరెడ్డి

భౌగోళిక సమాచార వ్యవస్థ వినియోగం ఆధునీకరణకు నాంది

ప్రజాశక్తి -రామచంద్రాపురం(చంద్రగిరి): ప్రజారోగ్యంలో భౌగోళిక సమాచార వ్యవస్థ వినియోగం విప్లవాత్మకమైన ఆధునీకరణకు నాంది అని శ్రీ వేంకటేశ్వర వైద్య కళాశాల తిరుపతి ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. చంద్రగిరిలోని మోడల్ రూరల్ హెల్త్ రీసెర్చ్ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం "ప్రజారోగ్యంలో భౌగోళిక సమాచార వ్యవస్థ (జిఐఎస్) వాడకం' అనే అంశంపై ఓరియంటేషన్ ట్రైనింగ్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఆరోగ్య సంరక్షణ, వ్యాధులు, సేవల అందజేతపై జిఐఎస్ నిఘా, మ్యాపింగ్, వనరుల కేటాయింపు, రోగి సంరక్షణ కోసం ప్రాదేశిక విశ్లేషణను సులభతరం చేయడానికి ఈ వర్క్‌షాప్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిఐఎస్ ఫండమెంటల్స్, క్వాంటం జిఐఎస్ ను ఇన్‌స్టాల్ చేయడం, కోఆర్డినేట్ సిస్టమ్ మ్యాప్ ప్రొజెక్షన్ డేటా రకాలు, నేటి ప్రజారోగ్యంలో జిఐఎస్ అవసరం, నావిగేషన్ టూల్స్‌తో పని చేసే డేటాను జోడించడం, ప్రదర్శించడం, ప్రాదేశిక సమాచారాన్ని (డేటా) దృశ్యమానం చేయడం పై చెన్నై ఐసిఎంఆర్ నుం డి డాక్టర్ ఆర్. శ్రీనివాసన్, వెట్రి చెల్వన్, చొక్కలింగంలు చక్క గా వివరించారు. ఈ వర్క్‌షాప్‌లో శ్రీ వేంకటేశ్వర వైద్య కళాశాల తిరుపతి వైస్ ప్రిన్సిపాల్ డియస్‌మూర్తి, ఎంఆర్ హెచ్ ఆర్‌యు నోడల్ ఆఫీసర్ డాక్టర్ సునీత, అధ్యాపక బృందం, ఎంఆర్‌హెచ్ ఆర్‌యు చంద్రగిరి శాస్త్రవేత్తలు డాక్టర్ వెన్నెల సాహితి, డాక్టర్ యువి ప్రసాద్, సిబ్బంది, తిరుపతి యస్‌వి వైద్యకళాశాల, స్విమ్స్-శ్రీ పద్మావతి మెడికల్ కాలేజ్ ఫర్ ఉమెన్, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సి టీబీ కుప్పం లోని పిఇఎస్ మెడికల్ కాలేజీ, కడప ప్రభుత్వ వైద్య కళాశాల నుండి అధ్యాపకులు పోస్ట్ గ్రాడ్యుయేట్ , పరిశోధన విద్యార్థులు, పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అతిథులు

పారదర్శక పాలన అందిస్తా..
- అక్రమార్కులపై కఠిన చర్యలు -ఎమ్మెల్యే బొజ్జల

ప్రజాశక్తి - శ్రీ కాళహస్తి:
శ్రీకాళహస్తి ప్రజలకు పారదర్శక పాలన అందిస్తానని, వైసీపీ పాలనలో అక్రమాలకు పాల్పడిన అధికారులపై శాఖాపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి చెప్పారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా శుక్రవారం శ్రీకాళహస్తిలో శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఇక వైసీపీ హయాంలో శ్రీకాళహస్తిలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపి అందుకు బాధ్యులైన అధికారులపై శాఖాపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా రాజీవ్ నగర్ లో జరిగిన అక్రమాలపై వెంటనే విచారణకు ఆదేశిస్తామన్నారు. రాజీవ్‌నగర్ వెంటనే సందర్శించి ప్రజల బాధలు తెలుసుకుంటామన్నారు. రాజీవ్ నగర్ లో అక్రమార్కులకు సహకరిస్తూ నకిలీ పట్టాలు ఇచ్చిన అధికారులపై చర్యలు ఉంటాయన్నారు. రాజీవ్ నగర్ లో అక్రమాలు చేసిన వారు ఎవరైనా విడిచి పెట్టే ప్రసక్తే లేదన్నారు. భూక బ్జాలకు పాల్పడిన వారు ఏ రాజకీయ పార్టీకి చెందిన వారైనా చట్ట పరమైన చర్యలు తప్ప వన్నారు. ఇక జగనన్న కాలనీ లకు భూ సేకరణ, ఇళ్ల కేటాయింపుల్లో జరిగిన అక్రమాలపై కూడా విచారణ జరిపి చర్యలు తీసుకుంటా మన్నారు. త్వరలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహిస్తామన్నారు. ఏ సమావేశం నిర్వహించినా బహిరంగంగానే ఉంటుందన్నారు. అన్ని విషయాలను మీడియాతో పంచుకుంటూ పారదర్శకత పాటిస్తానని శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు విజయకుమార్, రంగినేని చెంచయ్యనాయుడు, రావిళ్ల మునిరాజా నాయుడు, గుడ్లూరు మోహన్ కిషోర్ నాయుడు, కంఠా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి

ఫార్మస్యూటికల్ సైన్సెస్‌లో ఇన్నొవేషన్ ఎంతో అవసరం

ప్రజాశక్తి -రామచంద్రాపురం (చంద్రగిరి):
ఫార్మస్యూటికల్ సైన్సెస్‌లో ఇన్నొవేషన్ ఎంతో అవసరమని మోహన్ బాబు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ నాగరాజ్ రామారావు అన్నారు. చంద్రగిరి మండలం, ఏ రంగంపేట సమీపంలోని మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో శుక్రవారం 'ఇన్నొవేటివ్ రీసెర్చ్ ఇన్ ఫార్మస్యూటికల్ సైన్సెస్, బయోసైన్సెస్, మెడికల్ సైన్సెస్ 2024' అనే జాతీయ స్థాయి చర్చా సమావేశం నిర్వహించారు. ఈ చర్చ వేదిక అకాడెమియా, ఇండస్ట్రీ మధ్య ఆరోగ్య శాస్త్రాల రంగంలో వున్న ఖాళీని పూరించటం అంశంతో రెండు రోజులపాటు కొనసాగనుంది. ఈ ప్రతిష్టాత్మకమైన కాన్ఫరెన్స్‌ను ఎంబియు లోని స్కూల్ ఆఫ్ ఫార్మస్యూటికల్ సైన్సెస్ నిర్వహించింది. ఈ సమావేశంలో నిప్పర్ హైదరాబాద్ నుంచి డాక్టర్ శ్రీనివాస్ నందూరి, డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ నుంచి డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి, ఆంధ్రప్రదేశ్ ఫార్మసీ కౌన్సిల్ రిజిస్ట్రార్ డాక్టర్ విలియం కేర్రీ, బయోకాన్ ప్రైవేట్ లిమిటెడ్ బెంగళూరు నుంచి డాక్టర్ ప్రవీణ్, యంబియు రిజిస్ట్రార్ డాక్టర్ కె సారథి, రీసెర్చ్ ఇన్నొవేషన్ డీన్ డాక్టర్ అవిరేనీ శ్రీనివాసులు, ఫండెడ్ రీసెర్చ్ డీన్ డాక్టర్ ఈశ్వర్ సుంకర, స్కూల్ ఆఫ్ ఫార్మస్యూటికల్ సైన్సెస్ డీన్ డాక్టర్ మల్లికార్జున్ వంటి ప్రతిష్టాత్మకమైన వక్తలు ప్రారంభించారు. కాన్ఫరెన్స్ సంబంధించిన సావనీర్ ను విడుదల చేశారు. ఫార్మాసూటికల్ రంగంలోని వారి నైపుణ్యం, అవగాహన భవిష్యత్తు టెక్నాలజీ, ఇన్నొవేషన్ పై ఆసక్తికరమైన చర్చల కోసం బాటలు వేశారు. కాన్ఫరెన్స్ మొదటి రోజు "డ్రగ్ డిస్కవరీ, జాతీయ-అంతర్జాతీయంగా జరుగుతున్న పురోగతులు" అనే ముఖ్యమైన ప్యానెల్ చర్చను నిర్వహించారు. ప్యానెలిస్టులు ఫార్మస్యూటికల్ , మెడికల్ సైన్సెస్ రంగాలలో ఇన్నొవేషన్స్ ప్రాముఖ్యతను, వైద్య నైతికత అవసరాన్ని చర్చించారు. ఈ కాన్ఫరెన్స్ పరిశోధకులు, పండితులు, పరిశ్రమ నిపుణులకు ఆలోచనలు మార్పిడి, ఆధునిక టెక్నాలజీలను అన్వేషించడం, ఫార్మస్యూటికల్, మెడికల్ సైన్సెస్ రంగాలలో ప్రభావవంతమైన ఇన్నొవేషన్స్ కు ఈ వేదిక మార్గదర్శకం అందించింది.

అతిథులను సన్మానిస్తున్న మోహన్‌బాబు విశ్వవిద్యాలయ సిబ్బంది

హామీలు అమలు చేసిన ముఖ్యమంత్రికి అభినందనలు

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ:
ఇచ్చిన హామీలు అమలుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ఎన్‌డిఏ కూటమి నాయకులు అభినందనలు తెలిపారు. మండలంలోని బస్టాండ్ ఆవరణలో కూటమి నాయకులు శుక్రవారం సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు సుధాకర్ నాయుడు ఉమ్మడి జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ కన్నయ్య నాయుడు, మాజీ జెడ్పిటిసి సునీత సుధాకర్ నాయుడు, మధు నాయుడు, గోపి నాయుడు, వెంకటాచలం, బిజెపి నాయకులు ముని చంద్రారెడ్డి, జనసేన కార్యదర్శి బాషా పాల్గొన్నారు.

గూడూరు టౌన్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి అభినందనలు తెలుపుతున్నామని గూడూరు పట్టణ టిడిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శీలం కిరణ్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో నాయకులు వృద్ధులు, ప్రత్యేక ప్రతిభా వంతులతో స్వీట్లు పంచి ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వరరాజు, శివకుమార్, ఇజ్రాయిల్, లీలావతి, శ్రావణి పాల్గొన్నారు.

సత్యవేడు: ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు సారథ్యంలో అభివృద్ధి ప్రారంభమైందని, ఇక రాష్ట్రంలో అన్ని రంగాల్లోనూ అభివృద్ధి పరుగులు తీస్తుందని తిరుపతి జిల్లా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. శుక్రవారం విద్యార్థులు, వృద్ధుల, నిరుద్యోగుల సమక్షంలో స్వీట్లు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మస్తాన్, టిడిపి మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు పరమశివం, టిడిపి నాయకులు ప్రభాకర్ రెడ్డి, అమావాస్ రెడ్డి, శశి, మురళి(కోళ్ల చిన్న) బాలరాజు, వరలక్ష్మియాదవ్, చిన్న, బాల మురళి, జనసేన నాయకుడు బాల మురళీకృష్ణ పాల్గొన్నారు.

నాయుడుపేట: నాయుడుపేట టిడిపి కార్యాలయంలో మాజీ ఏఎంసీ ఛైర్మన్ సిరిసినం బేటి విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళీకృష్ణ రెడ్డి, నాయుడుపేట మండల పార్టీ అధ్యక్షులు కే అశోక్ కుమార్ రెడ్డి, సూళ్లూరుపేట పట్టణ పార్టీ అధ్యక్షులు ఆకుతోట రమేష్, సూళ్లూరుపేట రూరల్ అధ్యక్షులు శంకరయ్య యాదవ్, దొరవారి సత్రం మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులు నాయుడు, ఓజిలి మండల పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు, పెళ్లకూరు మండల పార్టీ అధ్యక్షులు కృష్ణయ్య యాదవ్ పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్ : నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఆధ్వర్యంలో స్వీట్‌లు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గోపాలకృష్ణ పురం ఎస్టీ కాలనీ. గ్రామ ప్రజలు టిడిపి నాయకులు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వెంకటగిరి: లబ్ధిదారులతో వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ శుక్రవారం మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ హామీల అమలుపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ ముఖ్య నాయకులు, రూరల్ మండల అధ్యక్షులు, కలువాయి మండల అధ్యక్షులు, కలవాయి మండల నాయకులు, రూరల్ మండల నాయకులు, డక్కిలి, బాలయపల్లి, సైదాపురం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తిరుపతి డెస్క్ : బొజ్జల బృందమ్మ ఆధ్వర్యంలో మేర్లపాక పంచాయతీలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి కేకే రమణ , నరసింహనాయుడు, భాస్కర్ నాయుడు, గోపాల్ రెడ్డి, శివారెడ్డి, వెంకటరమణ పాల్గొన్నారు.

త్రిబుల్ ఆర్ హోటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - తిరుపతి:
స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని రామ్ తులసి కళ్యాణ మండపం రోడ్డులో శుక్రవారం నూతన త్రిబుల్ ఆర్ హోటల్‌ను తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు స్థానిక జనసేన నాయకులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు, జనసేన నేతలు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ , ఓవి రమణ పాల్గొని ప్రారంభోత్సవంలో రిబ్బన్ కట్ చేసి పూజా కార్యక్రమం నిర్వ హించారు.


హోటల్‌ను ప్రారంభిస్తున్న అతిథులు

స్విమ్స్ ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగం సదస్సు విజయవంతం

ప్రజాశక్తి - తిరుపతి: శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ పద్మావతి వైద్య కళాశాల లెక్చరర్ గ్యాలరీ-1 లో ఎమర్జెన్సీ ఎపి -2024 పేరుతో రాష్ట్ర స్థాయి 4వ వార్షిక సదస్సు విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన స్విమ్స్ సంచాలకులు, ఉప కులపతి డాక్టరు ఆర్‌వి కుమార్, రిజిస్ట్రార్ డాక్టరు అపర్ణ ఆర్ బిట్లా. ఎస్‌పిఎంసి డబ్ల్యూ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డాక్టరు కె నాగరాజు, ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టరు కృష్ణ సింహా రెడ్డి, డాక్టరు మధుబాబు, రిటైర్డ్ ఎస్‌విఆర్ఆర్ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టరు భారతి, ఫిజియోథెరపి ప్రిన్సిపల్ డాక్టరు మాధవి జ్యోతి వెలిగించి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్‌వికుమార్ మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణలో ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగం పాత్ర ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని తెలిపారు. క్రికెట్ ఆటలో ఆల్ రౌండర్ గా ఎమర్జెన్సీ మెడిసిన్ కోర్సు చదివినవారు పేషెంట్ కేర్ అత్యవసర చికిత్సలకు సంబంధించి సంపూర్ణ అవగాహనా నైపుణ్యం కలిగి ఉంటారని పేర్కొన్నారు. వైద్య విద్య చదవాలనుకొనే వారు నిస్సందేహంగా ఎమర్జెన్సీ మెడిసిన్ కోర్సును ఎంపిక చేసుకోవచ్చన్నారు. స్విమ్స్ ఎమర్జెన్సీ మెడిసిన్ త్వరలో మరింత పటిష్టం చేస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగం వారు మొదట 2019, 2021లో రెండు సార్లు కుప్పం పిఇఎస్ మెడికల్ కాలేజలో, మూడవసారి నెల్లూరు నారాయణ మెడికల్ కాలేజ్‌లో నిర్వహించారని తెలిపారు. ఈ సారి మన స్విమ్స్‌లో ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించి భవిష్యత్తులో పిజి వైద్య విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాల ద్వారా తమ నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని తెలిపారు.

క్రైం న్యూస్

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): గుర్తుతెలియని మృతదేహాన్ని కనుగొన్న సంఘటన మంగళం పరిధిలోని న్యూ మంగళం గ్రామ పంచాయతీ మిట్ట గాంధీపురం సమీపంలో ఉన్న అన్నాచెరువు వద్ద శుక్రవారం నిర్వహించారు. ఈ సమాచారాన్ని పోలీసులకు తెలపడంతో వారు మృతదేహానికి ఉన్న గుర్తులను నమోదు చేశారు. మృతుడు నీలిరంగు ఫ్యాంటును ధరించి ఉన్నాడని, ఎవరైనా గుర్తిస్తే తిరుచానూరు పోలీసులకు తెలపాలని కోరారు.

షట్టర్ పగలగొట్టి చోరీ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: కొరియర్ కార్యాలయంలో చోరీకి గురైన ఘటన శుక్రవారం తిరుపతిలో చోటు చేసుకుంది. అలిపిరి పోలీసుల కథనం మేరకు.. లీలా మహల్ సమీపంలోని డెలివరీ డాట్ కామ్ కొరియర్ కార్యాలయంలో గుర్తు తెలియని వ్యక్తులు షట్టర్ పగలగొట్టి బీరువాలోని లాకర్‌ను ఎత్తుకెళ్లారు. అందులో ఉన్న 2,12,539 రూపాయల నగదు దోచుకెళ్లారు. రోజువారి విధుల్లో భాగంగా గురువారం రాత్రి 10.30 గంటలకు సిబ్బంది కార్యాలయాన్ని మూసివేసి ఇళ్లకి వెళ్లారు. శుక్రవారం ఉదయం 5.30 గంటలకు లోడ్ వస్తుందని 5 గంటల సమయంలో విధులకు వచ్చారు. అప్పటికే కార్యాలయం షట్టర్ బద్దలై ఉండడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులతో పాటు క్లూస్ టీం, ఫింగర్ ప్రింట్ అధికారులు చేరుకుని ఆధారాలు సేకరించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎమ్మెల్యే ఆదిమూలాన్ని సన్మానిస్తు న్న అరుల్ ప్రకాష్

ఎమ్మెల్యేకు సన్మానం

ప్రజాశక్తి - పిచ్చాటూరు: సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంను సత్యవేడు నియోజక వర్గ టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు అరుల్ ప్రకాష్ శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఏడు మండలాల టిడిపి ఎస్‌సి నాయకులు మీ వెంటే ఉంటారని, వారి తరపున మీకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాం' అన్నారు. ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం చేయనున్న శుభ సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు.

యోగాకి పేర్లు నమోదు చేసుకోండి..
- ఆదిశంకర కళాశాల ఛైర్మన్ వంకి పెంచలయ్య

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గూడూరు ఆదిశంకరా ఇంజనీరింగ్ కళాశాలలో పదివేల మందితో యోగా నిర్వహిస్తున్నామని, పలు రంగాల్లో రాణించిన మహిళలకు స్త్రీ శక్తి అవార్డులు ప్రదానం చేస్తామని ఆదిశంకర కళాశాల ఛైర్మన్ వంకి పెంచలయ్య తెలిపారు. గుడూరు పట్టణ సమీపంలోని ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆది శంకర ఇంజనీరింగ్ కళాశాల, మహర్షి వేదిక్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో పదివేల మంది విద్యార్థులచే యోగా విన్యాసం, యోగిక్ ఫ్లయింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళలకు ఆదిశంకర స్త్రీ శక్తి అవార్డులు అందిస్తున్నామని యోగా లో పాల్గొనేవారు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో శేఖర్ రెడ్డి పాల్గొన్నారు .

ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ దోహదపడాలని మార్గదర్శి స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ రుద్ర శేఖర్ రెడ్డి పిలుపు నిచ్చారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డు స్థలంలో నిర్వహి స్తున్న వారపు సంతలో శుక్రవారం విని యోగదారులకు గుడ్డ సంచులను పంపిణీ చేశారు. ప్లాస్టిక్ వాడటం వల్ల పర్యావరణానికి జరుగుతున్న ముప్పును ప్రజలకు వివరించారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా గుడ్డ సంచులను వాడా లని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలోఉపాధి ఏపీఓ కృష్ణయ్య , అక్బర్ ,పాండు, దిలీప్ సాయి పాల్గొన్నారు.

నూలు సంచులు పంపిణీ చేస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్

16 నుండి సప్తగిరి సంగీత సప్తాహం: మురళీకృష్ణ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): అంతర్జాతీయ స్థాయిలో లబ్ధ ప్రతిష్టులైన కళా సరస్వతులను ఒకే వేదికపై జూన్ 16 నుండి, 23వ తేదీ వరకు 8 రోజులపాటు సప్తగిరీసునికి సప్తదిన సప్తస్వర నీరాజనం తిరుపతి వేమన విజ్ఞాన కేంద్రం ఆడిటోరియం వేదికగా నిర్వహిస్తున్నామని పాస్ మనోవికాస్ ప్రత్యేక ప్రతిభావంతుల ప్రత్యేక ఆశ్రమ పాఠశాల నిర్వాహకులు పున్నమరాజు మురళీకృష్ణ తెలిపారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏడు రాత్రులు, ఏడు పగళ్ళు 128 గంటల పాటు నిర్విరామంగా ఈ సప్తస్వర నీరాజనం జరుగుతుందన్నారు. 16న శాస్త్రీయ సంగీత కచేరీలు, 17న సంప్రదాయ నామ సంకీర్తనలు, 18న హరికథ గానాలు, 19న పురందరదాసా కన్నడ వాగ్గేయకారుల కీర్తనల గానం, 20న భద్రాచల రామదాస, అపురూప వాగ్గేయకారుల కీర్తనలు కృతుల గానం, 21న అన్నమాచార్య సంకీర్తనల విభావరిలు, 22న అన్నమాచార్య భక్తి భావ స్వర తరంగాతరంగాలు, 23న కార్యక్రమ సమప్తానికి సంబంధించి పలువురు ప్రముఖుల ప్రసంగాలు ఉంటాయన్నారు.

స్కిల్ సర్వేలతో మరింత ఉపాధి : బాలసుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):
స్కిల్ సర్వేలతో మరింత ఉపాధి అవకాశాలు వుంటాయని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కోడూరు బాలసుబ్రహ్మణ్యం అన్నారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు చేసిన ఐదు సంతకాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తును పునర్ నిర్మిస్తాయన్నారు. ప్రజల ఆస్తులకు హాని కలిగించే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు పరచడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారన్నారు. రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి ఉన్న నైపుణ్యతను వెలికి తీసి వారికి ఉపాధి అవకాశాలు ఇవ్వాలని కృత నిశ్చయంతో కార్యాచరణ ప్రణాళిక రూపొందించారన్నారు. ఇక రాష్ట్ర ప్రజలకు మంచి రోజులు వచ్చాయన్నారు. ఈ సమావేశంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి పెరుమాళ్ మధు, విజయలక్ష్మి, రఫీ, సలీం, సతీష్, ఖాజా పాల్గొన్నారు.

శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందిస్తున్న దృశ్యం

ముగిసిన ఆర్యవర్క్ శిక్షణ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ :
రాష్ట్రీయ సేవా సమితి రాస్ మహిళా పొదుపు సంఘం సభ్యుల సౌకర్యార్థం 84 రోజుల పాటూ నిర్వహిం చిన ఉచిత ఆర్య వర్క్ శిక్షణ శుక్రవారం రాస్ కార్యా లయంలో ముగిసిం ది. ఆర్య వర్క్ ముగింపు శిక్షణ శిబిరం సమావేశం రాస్ ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి టాటా హాస్పిటల్ పిఆర్‌డి హేమంత్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ రాస్ కార్యక్రమాలు ఆదర్శంగా నిర్వహిస్తున్నారని, మహిళలకు ఉన్న ఆరోగ్య సమస్యలు కాన్పులు వంటి వైద్య బృందం 24వ తేదీ సోమవారం 9 గంటలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. గేటు పుత్తూరు రాస్ కార్యాలయంలో హాజరు కావాలన్నారు. అనంతరం రాస్ జె ఎస్ ఎస్ అధికారి హరి మాట్లాడుతూ మహిళల్లో ఆత్మ సైతం ఆర్థికాభివృద్ధి, 20 మంది మహిళలకు ఆర్య వర్క్ శిక్షణ అందించి వారికి ప్రశంసా పత్రాలను అందజేస్తున్నామన్నారు. అనంతరం శిక్షణ పూర్తయిన వారికి. బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో.రాస్ అధికారి రవి, ప్రకాష్, జయంతి పాల్గొన్నారు.